RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -277 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 13 ఆగస్టు 2025

# గడువులోగా పనులు పూర్తవ్వాలి

## అమరావతి కోసం రూ.81,317 కోట్ల మేర పనులు సిఆర్‌డిఎ ప్రతిపాదనలపై చంద్రబాబు సమీక్ష





పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి, ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి**
ఏపీ రాజధాని నిర్మాణం కోసం మొత్తం రూ.81,317 కోట్ల మేర పనులను సీఆర్డీయే ప్రతిపాదించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, పురపాలక, సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు.
రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు -టె-ండర్లు పిలిచినట్లు- సీఎం చెప్పారు. 74 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. హౌసింగ్, ఇతర భవనాల నిర్మాణాలు, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలతోపాటు- రోడ్లు, డక్ట్‌లు, వరద నియంత్రణ పనులు కూడా చేపట్టినట్లు- వెల్లడించారు. రికార్డు -టైమ్‌లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.
మిగతాది 2లో...



## వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

- ట్రంప్ అధిక సుంకాలు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్రం కీలక ప్రకటన
- ఆగస్టు 7 నుంచి కొన్ని భారత వస్తువులపై 25 శాతం సుంకం విధింపు
- ఆగస్టు 27 నుంచి మరికొన్నింటిపై అదనంగా మరో 25 శాతం సుంకం
- అమెరికా చర్యలు అన్యాయమైనవని, అహేతుకమైనవని పేర్కొన్న భారత్
- ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ప్రస్తుతానికి సుంకాల నుంచి మినహాయింపు

2లో.

## కృష్ణమ్మ పరవళ్లు,,!

- శ్రీశైలం జలాశయం కు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ముచ్చటగా మూడోసారి 4 రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తిన వైనం..
- 2.02 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల



**నంద్యాల ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా కృష్ణమ్మ ఉప్పొంగిపోతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా నీటిని విడుదల చేయడంతో శ్రీశైలం జలాశయంలోకి వరద ప్రవాహం వేగంగా చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తి, నాగార్జునసాగర్ వైపు నీటిని విడుదల చేశారు. మిగతాది 2లో...

## అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం
- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష



హైదరాబాద్, **ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు,మిగతాది 2లో...

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

- కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం
- ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్ కేటాయించిన కేంద్రం
- కేంద్ర కేబినెట్ నిర్ణయం ఆమోదం
- ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ
- రూ. 468 కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల కోసం చిప్స్ ఉత్పత్తి



2లో.

## జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

- అలహాబాద్ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియ
- లోక్‌సభలో తీర్మానాన్ని చదివి వినిపించిన స్పీకర్ ఓం బిర్లా
- జడ్జి నివాసంలో కాలిపోయిన కరెన్సీ దొరకడమే ప్రధాన ఆరోపణ
- విచారణకు సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ఇది మూడోసారి
- లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన 209 మంది ఎంపీల మద్దతు



## 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన ఎన్డీయే ప్రభుత్వం

జనసేన, బీజేపీ నేతలకు కీలక బాధ్యతలు

అమరావతి, **ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఈ మేరకు 31 మందితో కూడిన జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టడం గమనార్హం.మిగతాది 2లో...

## ప్రశాంతంగా పోలింగ్

### పులివెందులలో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు
- ఎంపీ అవినాశ్ రెడ్డి అరెస్ట్!
- పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్
- రెండు మండలాల్లో 1500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత



పులివెందుల, **ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు వినియోగించు కునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు.
ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. మిగతాది 2లో...

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం
- బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్



2లో.

# కృష్ణమ్మ పరవళ్లు..!

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో శ్రీశైలం జలాశయంకు భారీగా వరద వచ్చి చేరుతుంది. అధికంగా శ్రీశైలం జలాశయం లోకి 1,89,014 క్యూసెక్కుల నీరు రావడంతో మంగళవారం ఉదయం 8 గంటలకు నాలుగు రేడియల్ ట్రస్ట్ గేట్ల ను పది అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ కు క్రిందకి నీరు వదిలారు. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,89,014 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 65,689 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక లలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మలప్రభ, ఘటప్రభలలో వరద పోటెత్తుతోంది. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. శ్రీశైల జలాశయంలో అధికారులు తెలిపిన లెక్కల వివరాల ప్రకారం.. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో 882.60 అడుగులున్నాయి. జలాశయంలో నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థ్యం 202.5056 టీఎంసీలుగా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి కి కుడి ఎడమల నుంచి 65,689 క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు.ఏపీ జల విద్యుత్ కోసం 30,374 క్యూసెక్కుల నీటిని వాడుతుండగా, తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. గత నెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం నుంచి 4గేట్లను పైకి ఎత్తి కిందకి నీరు విడుదల చేశారు. తిరిగి రెండవసారి జులై 20వ తారీకున గేట్లు ఎత్తి కిందకి నీరు వదిలారు. ముచ్చటగా మూడోసారి ఆగస్టు (%ూబస్త్రబర్%) నెలలో 12వ తేదీన నాలుగు రేడియల్ క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి సాగర్ కు నీరు వదిలారు.ప్రస్తుతం శ్రీశైలం జలాశయం కు ఇన్ ఫ్లో 1,89,014 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ఇందులో జూరాల ప్రాజెక్టు (%జీబత్ఘశ్రీఘ ్రాతీశీయవష్%) నుంచి 28,870 క్యూసెక్కుల నీరు, స్పిల్ వే నుంచి 1,17,385 క్యూసెక్కుల నీరు, సుంకేసుల ప్రాజెక్టు నుంచి36,909, క్యూసెక్కుల నీరు, హంద్రీ నుంచి 5890 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం జలాశయం నుంచి క్రిందకు 2,02,456 క్యూసెక్కుల నీరును సాగర్ కు వదులుతున్నారు. ముచ్చటగా ఈ ఏడాది మూడోసారి ట్రస్ట్ గేట్లే ఎత్తటంతో ప్రయాణికుల సందడి మొదలైంది.

# గడువులోగా పనులు పూర్తవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి’ సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి
శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు-చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ-ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

## కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం

న్యూఢిల్లీ ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.వివరాల్లోకి వెళితే, దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థ ‘అపాక్ట్ కంపెనీ లిమిటెడ్’ ఆంధ్రప్రదేశ్‌లో ఈ సెమీ కండక్టర్ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇందుకోసం కంపెనీ సుమారు రూ. 468 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్లాంట్‌లో మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూలు, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సెమీ కండక్టర్ చిప్స్‌ను ఉత్పత్తి చేయనున్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ యూనిట్‌ను రాష్ట్రానికి కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తన తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరిశ్రమ రాకతో రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యం పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి

అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం “అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి” అని అభివర్ణించింది. “భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం” అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

# ప్రశాంతంగా పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)



ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో 11 నామినేషన్‌లు వచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.వైఎస్సార్ జిల్లాలో జరుగుతున్న జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ రోజున నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని పోలీసులు ఈ ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేశారు. పులివెందులలోని ఆయన నివాసం వద్ద భారీగా మోహరించిన పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.

# జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి

భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు.ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు “రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ” ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు. దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు.ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. “నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాను” అని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం-1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

# “స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర” పై పోటీలు

**రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు**

**79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



అమరావతి ఆగస్టు 12,ఆంధ్ర ప్రగతి

“భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర” అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పదవుల కేటాయింపులో ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. మొత్తం 31 పోస్టులలో 17 పదవులను బీసీలకే కేటాయించి సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. వీరితో పాటు ఓసీ వర్గానికి 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 2 చొప్పున పదవులను కేటాయించారు. ఈ నియామకాల ద్వారా అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమవుతోంది. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలకు కూడా ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు.

1. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ: ఆకేపోగు ప్రభాకర్ (కొడుమూరు, టీడీపీ)
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు: బాలకోటయ్య (నందిగామ, బహుజన జేఏసీ)
3. ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్: బ్రహ్మం చౌదరి (గురజాల, టీడీపీ)
4. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్: బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్, టీడీపీ)
5. ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: సీఎస్ త్యాగరాజన్ (చిత్తూరు, టీడీపీ)
6. ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: డి. విక్రమ్ సింగ్ (కర్నూలు, టీడీపీ)
7. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్ డీపీటీ): దాసరి శ్రీనివాసులు (తిరుపతి, బీజేపీ)
8. ఆంధ్రప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్: గుంటసల వెంకటలక్ష్మి (దెందులూరు, జనసేన)
9. ఆంధ్రప్రదేశ్ ఆరెకటిక/కటిక/ఆరే-సూర్యవంశీ సంక్షేమ, అభివృద్ధి సంఘం: హరికృష్ణరావు హనుమంతకరి (తాడిపత్రి, టీడీపీ)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: కమ్మరి పార్వతి (పాణ్యం, టీడీపీ)
11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ, అభివృద్ధి సంఘం: లక్ష్మీనారాయణ (మడకశిర, టీడీపీ)
12. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: మరుపిల్ల తిరుమలేశ్వరరావు (విజయవాడ వెస్ట్, టీడీపీ)
13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల-ఏకరి, వ్యాకుల, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ, అభివృద్ధి సంఘం: నాగేశ్వర నాయుడు కందూరి (రాయచోటి, టీడీపీ)
14. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష/దుదేకుల కార్పొరేషన్: నాగుల్ మీరా కాసునూరి (విజయవాడ వెస్ట్, టీడీపీ)
15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ, అభివృద్ధి సంఘం: నరసింహులు దామోదర (నరసన్నపేట, టీడీపీ)
16. ఆంధ్రప్రదేశ్ వికలాంగులు, వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్: నారాయణ స్వామి (రాప్తాడు, టీడీపీ)
17. ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు: పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి (కోవూరు, టీడీపీ)
18. మాంసం అభివృద్ధి కార్పొరేషన్: ప్రకాశ్ నాయుడు (సింగనమల, టీడీపీ)
19. తెలుగు మరియు సంస్కృత అకాడమీ: ఆర్. డి. విల్సన్ (నెల్లూరు సిటీ, బీజేపీ)
20. ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: ఆర్. వెంకటరమణప్ప (పెనుకొండ, టీడీపీ)
21. ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: రామనారాయణ రావు ఎరుబోతు (విజయవాడ సెంట్రల్, టీడీపీ)
22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/కాళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి సంఘం: రమేష్ మొదలవలస (ఆమదాలవలస, టీడీపీ)
23. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ: రవి మందలపు (రాజమండ్రి సిటీ, టీడీపీ)
24. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్: రెడ్డి అనంత కుమారి (కొత్తపేట, టీడీపీ)
25. ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: శ్రీధర్ బొమ్మన (సూళ్లూరుపేట, టీడీపీ)
26. ఒంగోలు పట్టణ అభివృద్ధి సంస్థ (ఓయూడీఏ): షేక్ రియాజ్ (ఒంగోలు, జనసేన)
27. జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ: శ్రీ వంపూరు గంగులయ్య (పాడేరు, జనసేన)
28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ, అభివృద్ధి సంఘం: స్వప్న (అనంతపురం అర్బన్, టీడీపీ)
29. ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ/పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్: త్రిమూర్తులు గంట (భీమవరం, టీడీపీ)
30. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ, అభివృద్ధి సంఘం: వి. చంద్రశేఖర్ (పీలేరు, టీడీపీ)
31. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ, అభివృద్ధి సంఘం: వెంకట రత్నాజీ పొత్నూరు (శృంగవరపుకోట, టీడీపీ)

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 13 ఆగస్టు 2025

## కొత్తూరు క్షేత్రమునకు ధర్మకర్తల మండలి నియామకమునకు నోటిఫికేషన్ విడుదల..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**ఆంధ్ర ప్రగతి పాణ్యం కొత్తూరు. ఆగస్టు 12:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి నియామకము నిమిత్తము నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఆర్టి నెంబర్ 861 ని అనుసరించి కమిషనర్ దేవాదాయ శాఖ సిఓఈ -12026(31)/8/2025 మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయని నేటి నుండి ధర్మకర్తల నియామకము నిమిత్తము ఆసక్తి గలవారు 20 రోజులలోపు తమ యొక్క దరఖాస్తును దేవస్థానము కార్యాలయం పని వేళల యందు సమర్పించ వలసిందిగా ఆయన కోరారు.

## 30ఏళ్ళ తర్వాత పులివెందులలో గెలిచిన ప్రజాస్వామ్యం.

**-ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 12:** పులివెందుల జడ్పిటిసి ఎన్నికలు ఒక చరిత్రాత్మకమైన మలుపు తీసుకబోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు అన్నారు. గతంలో పులివెందులలో నామినేషన్ వేయాలంటే ప్రాణాలు వదులుకునే పరిస్థితి ఉండేదని కానీ ఈరోజు ప్రజాస్వామ్య బద్ధంగా అక్కడ ఎన్నికలు జరిగాయని గతంలో నామినేషన్ ను నియంత్రించి, వేసిన వారిపై దాడులు, దారుణాలు పాల్పడేవారని అన్నారు. కానీ ఆ రోజులకు భిన్నంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయన్న విషయం మనమందరం గమనించాలని అన్నారు. ఈరోజు వైసీపీ నాయకులు పోలీసుల పై, ఎన్నికల కమిషన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, గత 30 ఏళ్లుగా ప్రజాస్వామ్య బద్ధంగా మీరు ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవాలు చేసుకున్నా సందర్భాలు ఉన్నాయని. కానీ నేడు ఏకగ్రీవాలకు తావు లేకుండా తెలుగుదేశంపార్టీ ప్రజాస్వామ్య విలువలకు మద్దతు ఇస్తూ పులివెందుల , ఒంటిమిట్ట జరిగే జడ్పిటిసి ఎన్నికలలో చరిత్రను తిరగరాయబోతుందని ప్రజాస్వామ్య బద్ధంగా తెలుగుదేశం పార్టీ గెలవబోతుందని అన్నారు.

## ఏపీ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**-రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి. ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:** నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్ ఉర్దూ ఉన్నత పాఠశాలల పరిధిలో ఆగస్టు 18వ తేదీ ఉదయం జరిగే ఈ పోటీలకు "స్వతంత్ర భారతదేశ పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" అనే అంశం నిర్ణయించబడింది.పాఠశాల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు మరియు మెమోంటోలు బహుమతులుగా అందజేయబడతాయన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణాత్మక శక్తిగా నిలిచింది. భాష ద్వారా దేశభక్తి, ఐక్యత, సమానత్వం వంటి విలువలు సమాజంలో వ్యాప్తి చెందాయి. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని ఉర్దూ భాష చరిత్రను, స్వాతంత్ర్య ఉద్యమంలో దాని విశిష్టమైన సేవలను తెలుసుకోవాలి" అని పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లా పరిధిలోని అన్ని ఉర్దూ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను తప్పనిసరిగా ఈ పోటీల్లో పాల్గొనేలా చూడాలని మంత్రి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బనగానపల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 12:** బనగానపల్లెలో పట్టణంలోని కాజీవాడ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ %-% సీసీ రహదారుల అభివృద్ధి - పురోగతి పనులను నేడు ప్రత్యక్షంగా పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.స్థానికంగా రూ. 1.27 కోట్లతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే దాదాపు 50 % పనులు పూర్తయినట్లు తెలిపిన అధికారులు.మిగిలిన అభివృద్ధి పనులను ఒక నెల వ్యవధిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.ఆయా అభివృద్ధి పనులను త్వరితితగతిన పూర్తి చేయడంతో పాటు, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించిన మంత్రి సూచించారు.ఒక వైపు సంక్షేమ సుపరిపాలన అందిస్తూనే, మరో వైపు క్షేత్ర స్థాయిలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు మరియు ప్రయాణికులకు కౌన్సిలింగ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:** ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లికార్జున రెడ్డి మరియు ప్రొబేషనరీ ఎస్సై అనిల్ మరియు సిబ్బంది కలిసి రోడ్డుపైన ఎటువంటి సేఫ్టీ నియమాలు పట్టించకుండా వాహనంలో అధిక సంఖ్యలో కూలి పనులకు వెళ్లే వారిని ఆపి వారికి ప్రమాదకరంగా ఎక్కువ సంఖ్యలో ఒకే వాహనంలో వెళ్లడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడమైనది. అనంతరం పనిచేసే చోటు పాటించాల్సిన భద్రత గురించి మరియు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మరియు వారు పని కోసం ఇంటి వద్ద నుంచి బయలుదేరినప్పుడు ఇంట్లో ఉండే విలువైన ఆభరణాలు మరియు సొత్తు కు తగిన భద్రత గురించి వారికి అవగాహన కల్పించడమైనది. అత్యవసర సమయాలలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ 112, శక్తి యాప్ గురించి అవగాహన కూడా కల్పించడం జరిగింది.

# నాయీ బ్రాహ్మణులకు అండగా

## సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

**నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి చంద్రన్న ప్రభుత్వం కట్టుబడి ఉంది. -మంత్రి ఎన్ఎండి ఫరూక్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ 200 యూనిట్ల వరకు అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నంద్యాల నాయీ బ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని 28 వ వార్డు మరియు 36 వ వార్డు నందు నిర్వహించిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... చిరు వ్యాపారులను ప్రోత్సహిస్తూ సామాజిక సమానత్వం సాధించడానికి నాయి బ్రాహ్మణ సోదరుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను ?25,000కు పెంపుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40,000ం సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నామని అన్నారు.అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెంచిన పింఛన్ ?4,000, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నార.ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందన్నారు."బడుగు బలహీన వర్గాల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని ఇచ్చిన హామీలను ఎన్ని కష్టాలు ఎదురైనా నెరవేరుస్తామని మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు 17 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ రామ ముద్దయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ లు కొండా రెడ్డి, దూదేకుల దస్తగిరి, ఉప్పరి సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబీ,మాజీ కౌన్సిలర్ కృపాకర్, మిద్దెహుస్సేని,మారుతి ప్రసాద్,ఉడుమాల్పురం సుబ్బరాయుడు ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సమితి ప్రధానకార్యదర్శి,జిల్లెల్ల రామ పుల్లయ్య టౌన్ ప్రెసిడెంట్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శీనయ్య, మద్రాస్ నాగయ్య,చిందుకూరు శ్రీనివాసులు,పెద్ద రామపుల్లయ్య,కొత్తపల్లి తిరుపతయ్య, మల్లికార్జున, రవికుమార్,మాయలూరి వెంకట్, భాస్కర్, చంటి సుబ్బరాయుడు, నూనెపల్లి సుబ్బరామయ్య, సునీల్, వెంకటేష్,కిషోర్, నాగేంద్ర,సాయి మరియు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి.

**నూతన జాతీయా విద్యా విధానాన్ని రద్దు చేయాలి. - కూటమి ప్రభుత్వంలో ఉన్నత విద్యను కోల్పోతున్న పేద విద్యార్థులు.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:** ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శీరంగరాజ్.అఖిలభారత విద్యార్థి సమాఖ్య 90వ వార్షికోత్సవాల సందర్భంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు ర్యాలీ అనంతరం జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శీరంగరాజ్.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్, మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి నాసర్ జీ, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రంగనయుడు గారు వారు మాట్లాడుతూ "స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, ఎంతోమంది పోరాటాల తో విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందనీ, దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని అందరికీ సమాన హక్కులు, చదువుకోవడానికి అవకాశాలు కావాలని ఏఐఎస్ఎఫ్ పోరాటాలు కొనసాగిస్తుందని నేటితో 89 సంవత్సరాలు ముగించుకొని 90 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఆవిష్కరణ నిర్వహిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన జాతీయ విద్యా విధానం వలన విద్యా వ్యవస్థ అనేది నాశనం అయ్యే విధంగా ప్రభుత్వం అడుగులేస్తుందనీ, ప్రభుత్వ పాఠశాలలో హిందీ ప్రథమ భాష తీసుకోవాలని చేస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యా విధానం లో సంస్కరణలు కావాలి కానీ.. విద్యా వ్యవస్థను నాశనం చేసేవిధంగా నిర్ణయాలు తీసుకోరాదని వారు అన్నారు. దేశంలో మెడికల్ వ్యవస్థ పూర్తిస్థాయిలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందకుండా ఈ ప్రభుత్వాలు అడుగులేస్తున్నాయని వారు మండిపడ్డారు, తక్షణమే జీవో నెంబర్ 107,77 రద్దు చేయాలని పెండింగ్ లో ఉండే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్, కూలడానికి సిద్దం గా ఉండే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు నూతన భవనాలు నిర్మించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, కామాటి పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకి ఆర్గనైజేషన్స్ వెళ్లకూడదని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే నారా లోకేష్ ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రామ సుబ్బయ్య , బెనహరు, పులికొండ కన్నా, భార్గవ్, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, ఉదయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శశిధర్ రెడ్డి, చందు, చంద్రశేఖర నాయక్, గోపి, ప్రదీప్, షాషా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపనపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీపై స్పందించిన కలెక్టర్.**

**భూపనపాడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం, ఆగస్టు 12:** భూపనపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువలు దెబ్బతిని మురికి నీరు అంతా రోడ్లపైకి వస్తుందని రోడ్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు అర్జీ సమర్పించడం జరిగిందన్నారు. దీంతో నేడు భూపానుపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ఈ గ్రామంలో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించి ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆ గ్రామ ప్రజలకు కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీపై వెంటనే స్పందించిన కలెక్టర్.ఈనెల 11వ తేదీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాణ్యం మండలం, భూపనపాడు గ్రామానికి చెందిన పలువురు ప్రజలు మా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని అర్జీ సమర్పించడం జరిగింది. దీంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ 12వ తేదీ మంగళవారం ఉదయం భూపనపాడు



గ్రామాన్ని సందర్శించి డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది.
దీంతో భూపనపాడు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఫరూక్.











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:** నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర బాలల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని గుర్రాలపేటలో గల మున్సిపల్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించి నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బాల బాలికల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పిస్తుందని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనస్సు ఉంటుందని, విద్యా ప్రగతికి శారీరక శ్రేయస్సు అత్యవసరమని పేర్కొన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు స్థానిక ప్రజలు కలిసి పిల్లల ఆరోగ్య సంరక్షణలో చురుకైన పాత్ర వహించాలని మంత్రివర్యులు పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు ఈ చిన్నారుల చేతుల్లో ఉంది, వారిని ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, వైద్య విభాగం అధికారులు, మున్సిపల్ హై స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో "అనే కార్యక్రమం.

## డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యం... సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదాం.





**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 12:** నంద్యాల సబ్ డివిజన్ పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు మాదకద్రవ్యాల వలన కలుగు నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పాణ్యం సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ రెడ్డి మరియు ఈగల్ సిబ్బంది. ఈగల్ టీం ఐజి అకే.రవికృష్ణ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు వారి సూచనలతో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు మాదక ద్రవ్యాల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల వాడకంనుంచి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే నష్టాలను వివరించారు.

విద్యార్థి దశ నుండి మంచి ప్రవర్తన కలిగి ఉండడం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ధూమపానం మరియు మద్యపానం డ్రగ్స్ లాంటివి తీసుకోవడం ఫ్యాషన్ గా అలవాటు కావడం అది నాశనానికి తొలిమెట్టు అనేది విద్యార్థులు గుర్తించుకోవాలని, అది చివరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడమే కాకుండా జీవితం నాశనం అవుతుంది. వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులకు సూచించడం జరిగినది. మరియు ప్రతి కళాశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు తమ చుట్టూ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , వాట్సాప్ నెంబర్ 8977781972 కు సమాచారం ఇవ్వాలని అలా ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# వాడవాడలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు.

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 12:** ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, పేర్కొన్నారు.

మంగళవారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని పురస్కరించుకొని టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని... ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తుచేసుకుని దేశ అభివృద్ధికి పనరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో కులాలు, మతాలు, విభిన్న జాతులు మమేకమై దేశ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ సత్సంకల్పంతో రాష్ట్ర ప్రధానమంత్రి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి ఒక్కరూ పాల్గొనేలా పిలుపునిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సీఎం ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో నిర్వహించిన భారత జాతీయ జెండా భారీ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, జిల్లాధికారులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకోవడం సంతోషదాయకమన్నారు. దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగనిరతిని, వారు దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీహర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా అధికారులు కలిసి 100 మీటర్ల జాతీయా పతాకంతో టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 12:** చాపిరేవుల మరియు పాండురంగాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ వరి ప్రధాన పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని, ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ లను ఇచ్చే ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేసారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అలాగే పూత దశలో ఉన్న మొక్కజొన్న పంటలో ఎకరాకు 20 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులను వేసుకోవాలని, దీనివలన కంకిలో గింజలు బాగా కట్టడానికి ఉపయోగ పడుతుందని సూచించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేయాలని ఇందుకు గాను ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి పంటలు సాగు చేయాలని, దీని వలన నాణ్యమైన దిగుబడులు పొందటమే కాకుండా, అధిక మార్కెట్ ధర పొందగలరని తెలిపారు. అలాగే కౌలు రైతులందరూ తప్పకుండా పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగి ఉండాలని ఇందుకుగాను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఈ పత్రాలు పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలలింగామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 12:** గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి బొల్లవరం గ్రామంలో మంగళవారం హెచ్చరించారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో, సోదర భావంతో, భక్తి శ్రద్ధలతో, కుల, మత, పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆయా శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, ఇక్కడ పరిష్కారం కానీ వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక మండపాల ఏర్పాటు నిమజ్జనం, తదితర అంశాలకు సంబంధించి గ్రామ, మండల కమిటీలు ఒక అవగాహనకు వచ్చి ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

# భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి.

**గండి పడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది.**

**చెరువులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి మిడుతూరు, ఆగస్టు:12:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి పడడం జరిగిందని గండి పడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్జలకనూరు, మద్దిగుండం చెరువులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండిపడడం జరిగిందని గండిపడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులకు గండి పడడం వల్ల జలకనూరు, చింతలపల్లి, సుంకేసుల పంటలకు ప్రమాదం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఈ చెరువుల మరమ్మత్తు పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరమ్మత్తు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# సలకలకొండలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 12:** సనాతన భారతీయ ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలు ఆదోని మండలం, సలకలకొండ గ్రామంలోని శివాలయం నందు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంపై ధర్మ ప్రచారకులు సుంకయ్య స్వామి ఉపన్యాసించారు. శ్రీమద్రామాయణంలోని ఆదర్శాలు సకల మానవాళికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలు శనివారం వరకు ప్రతిరోజు ధార్మిక ప్రవచనము స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం.

**సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నినాదంతో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు.**

**2026 జూన్ 5 నాటికి ఎపిని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం.**

**కార్యదర్శులతో సిఎస్ సమీక్ష.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 12:**
ఎపిని వచ్చే ఏడాది జూన్ 5 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యం.దానిలో భాగంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో " సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం.ఈనేపధ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయం నుండే ముందుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ద్వారా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేందుకు శ్రీకారం చుట్టనున్నారు.
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశమై చర్చిస్తున్నారు.ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కార్యదర్శులతో సమీక్షిస్తున్నారు.ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వివిధ క్యారీ బ్యాగులు,ప్లాస్టిక్ మంచినీటి సీసాలు,గ్లాసులు, ప్లేట్లు,కప్పులు, స్పూన్లు, పోర్కులు, ఫినాయిల్ సీసాలు, డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించే ఇందుకు తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ విజయానంద్ చర్చిస్తున్నారు.
ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, పిసిబి చైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా,కృష్ణబాబు,సిసిఎల్ఏ జయలక్ష్మి,జిఏడి ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,ముఖ్య కార్యదర్శి సునీత,కార్యదర్శులు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

**ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి.**

**విద్యాభివృద్ధి చెందుతే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 12:**
పాఠశాల విద్య అభివృద్ధి చెందుతే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో ఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు,మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాస్థాయి స్కూలింగ్, బిల్డింగ్ బ్లాకు వర్క్ షాప్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...భారత ప్రధాని నరేంద్ర మోది మన దేశం 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారన్నారు. 2047కి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో 100 శాతం మార్కులు సాధించే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు.
విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యసాధన కోసం తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు పాఠశాల విద్య నుంచే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలన్నారు. విద్యలో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి మార్కులు సాధించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోతుందని టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యాభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. ఇందుకోసం ప్రస్తుతం పాఠశాల విద్య ఎలా ఉంది. ఇందులో ఏమేమి సమస్యలున్నాయి ఈ సమస్యలను అధిగమించడానికి మనం ఏమిచేయాలి ఎలా చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది వంటి విషయాలను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు కూలంకుశంగా వివరించారు.

# విచక్షణారహితంగా యూరియా, ఎరువులు వాడరాదు.



**ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 12:**
రైతులు విచక్షణా రహితంగా యూరియా ఎరువులు వాడరాదని నంద్యాల ఏ డి ఏ చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం నందిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏ డి ఏ చెన్నయ్య మాట్లాడుతూ.. రైతులు వరి పంటలో ఖర్చు తగ్గించుకొని నికర ఆదాయం పెంచుకోవాలని తెలియజేశారు. విచక్షణారహితంగా యూరియా,ఎరువులు వాడ రాదని తెలిపారు.రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలని తద్వారా మానవాళి ఆరోగ్యాన్ని మరియు పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకోవచ్చునని తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుట ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి రసాయనకి ఎరువుల వాడకం తగ్గించాలని తెలియజేశారు. వరి పంటలో గంధము కలిగి ఉన్న ఎరువులను అధికముగా వాడరాదని , వరిలో అగ్గి తెగులు నివారణకు ముందు జాగ్రత్తగా సుడోమోనాస్ ఫ్లోరసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశినీ వాడుట ద్వారా కలుగు ప్రయోజనంల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రైతులు నేషనల్ పేస్ట్ సర్వేలెన్స్ సిస్టమ్ వెంటనే ప్లే స్టోర్ ద్వారా తమ మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా పురుగులు, తెగుళ్లను రైతే స్వయంగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.రైతులు యూరియాకి బదులుగా నానో యూరియా,జీవన ఎరువులను వాడుట ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్సీ ఏఓ వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి ,వెంకటేశ్వర్లు గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, గ్రామ పశు వైద్యాధికారి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు.

**ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 12:**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయ పురం చెక్పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానా విధించినట్లు తెలిపారు.వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని,ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, హుసేని,వెంకటరమణ, మురళి, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ భాధితులకు అండగా హై కోర్టు ను ఆశ్రయించిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 12:**
వెలుగోడు పోలీస్ స్టేషన్ పోలీసుల పై చర్యలు తీసుకొని పోలీస్ ల నుండి తమకు రక్షణ కల్పించాలని భాధితుల తరుపున, ఆంధ్రప్రదేశ్ హై కోర్టు లొ కెసు ఫైల్ చేసి అండగా నిలిచిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత పల్ల బాల మద్దిలేటీ ఏ బాలుగుంతకందాల గ్రామం వెలుగోడు మండలం నంద్యాల జిల్లాకి చెందిన క%శీ%దాల సరోజమ్మ వైఫ్ ఆఫ్ స్వామి దాసు పై జరిగిన హత్యాయత్నం కేసులో వెలుగోడు పోలీసులు కెసు నమోదు చేయకుండ పలుమార్లు పోలీస్ స్టేషన్ చూట్టు తిప్పుకొని భయబ్రాంతులకు గురిచేసి అతికష్టం మీద హత్యాయత్నం సెక్షన్ రాకుండా అటులనే కొందరిని ముద్దాయిలను తొలగించి అతికష్టం మీద న్యూసెన్స్ కెసు కట్టి తనను కులం పేరుతో దుసించి అవమాన పరచిన వెలుగోడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐసెక్షావలి పై కెసు నమోదు చేయమని వెలుగోడు పోలీస్ స్టేషన్ ఎస్సై కి ఆత్మకూరు సీఐకి డి.ఎస్.పి, నంద్యాల జిల్లా ఎస్పీ కి ఫిరియాది చేసినప్పటికి పోలీస్ అధికారులు స్పందించక పోవడముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోత్తమ న్యాయస్తాణమైన హైకోర్టు లో కెసు వేయడమైనదని ఇప్పటికైనా పోలీసు అధికారులు పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిరియాదుల పై అలసత్యం చేయకూడదని ఆలా చేయడం నిందితునికి మరో సారి నేరానికి పాల్పాడే అవకాశం ఇవ్వడమే అవుతుందని ఈ మీడియా ముఖముగా తెలియజేసిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత పల్ల బాల మద్దిలేటీ బాలు

## ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి.

**-అధికారులకు సూచించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.**




**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 12:**
క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేటి మధ్యాహ్నం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యక్షంగా స్వీకరించడం జరిగింది.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## దేవానగర్ ప్రాంత రోడ్డు నిర్మించి మంత్రి ఫరూక్ మాట నిలబెట్టుకున్నారు.

**-నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్.**





నంద్యాల పట్టణంలోని 27వ వార్డు దేవానగర్లోని ఎబిఎన్ చర్చి నుండి అర్చ్ వరకు రోడ్డు నిర్మాణ పనులు 40 లక్షల రూపాయల నిధులతో వేగంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబీ తో కలిసి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ పరిశీలించారు.గత డిసెంబర్లో క్రిస్మస్ వేడుకలకు హాజరైన సమయంలో దేవానగర్, వీసీ కాలనీ, టీచర్స్ కాలనీ, శ్యాం నగర్ ప్రజలు రహదారి సమస్యను తెలుపగా ఈ సమస్యను తప్పక పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమస్యను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి రోడ్డు నిర్మాణం అయ్యేలా కృషి చేశారు.ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ గ మాట్లాడుతూ నంద్యాల ప్రజల సమస్య పరిష్కారమే మా రాజకీయ ధ్యేయం. ఈ రోడ్డు నిర్మాణ పనులు మరో నెల రోజుల్లో పూర్తయిన తర్వాత దేవానగర్ ప్రజల ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు.గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం ఇలాగే మరెన్నో ప్రదేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని సందర్భంగా తెలిపారు.లి
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబీ, క్లస్టర్ ఇంచార్జ్ దూదేకుల దస్తగిరి, గోవిందు నాయుడు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయి సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 12:**
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన భారతదేశపు అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు ఆద్యుడు ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త విక్రం అంబాలాల్ సారాభాయి జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ...మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.విక్రమ్ సారాభాయ్ అహ్మదాబాద్లో 1919 ఆగస్టు 12న జన్మించాడు. "భారత అంతరిక్షరంగ పితామహుడు"గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్ధవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకొని రావాలని, అప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చున్నారు. సారాభాయ్ 1971, డిసెంబరు 30 వ తేదీన పరమపదించారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నివారణ.




**ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 12:**
ప్రజల భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ జి. శకుంతల పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ , సుఖ వ్యాధులు, దిశ యాప్, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని ఆ వ్యాధి సోకిన వారిని అంటరానితనంగా చూడకూడదని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే ఆకర్షణలలో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గం అన్నారు.హెచ్ఐవి ఎయిడ్స్, ఎలా వ్యాపిస్తుంది, అది సోకకుండా ఇలాగే జాగ్రత్తలు తీసుకోవాలి, సుఖ వ్యాధుల గురించి వివరించారు.మాదకద్రవ్యాలకు చదువుకునే విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొనన్నటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ది రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గగరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్థ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం



కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడ మో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలి యని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊ రుకోవడం సరికాదు.సరైన సమయంలో గట్టిగా బుద్ది చెప్పాల్సిందే.

---

## కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

- వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**కాణిపాకం,ఆగస్ట్12:** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.

---

## మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

**లాహోర్,ఆగస్ట్12:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు



మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు– సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

---

## విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

### నాటి పాలకుల దృష్టి లోపం

### సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12:** బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు




జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 13 ఆగస్టు 2025

# ఆసియాకప్‌కు సిద్ధమవుతున్న బుమ్రా !



ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు

# రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

## టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్ గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 ఆక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.




# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఆస్ట్రేలియా పర్యటనలో ఎట్టకేలకు సౌతాఫ్రికా తొలి విజయాన్నందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన సఫారీ టీమ్.. ఆ పరాజయం నుంచి త్వరగానే తేరుకుంది. మంగళవారం ఆతిథ్య ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 53 పరుగుల తేడాతో గెలుపొందింది. జూనియర్ ఏబీడీ, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర శతకంతో సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 శనివారం జరగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా 17.4 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి టీమ్ డెవిడ్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ మిచెల్ మార్ష్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22), అలెక్స్ క్యారీ(18 బంతుల్లో 3 ఫోర్లతో 26) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వెనా మఫకా(3/57), కోర్బిన్ బోచ్(3/20) మూడేసి వికెట్లు తీయగా.. మార్క్‌రమ్, పీటర్ రబడా తలో వికెట్ తీసారు.

# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.

# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ Aలో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

# నెంబర్ 3లో అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలి

### • టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన టీమిండియా 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ అనంతరం బరిలోకి దిగిన తొలి సిరీస్‌లోనే టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన చేసింది. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన శకాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఈ సిరీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో రాణించింది. కానీ నెంబర్ 3 స్థానం నుంచి మాత్రం ఆశించిన పరుగులు రాలేదు. ఈ స్థానంలో ఆడించిన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు ఒక్కో హాఫ్ సెంచరీ మాత్రమే నమోదు చేశారు. దాంతో శ్రేయస్ అయ్యర్‌ను ఈ స్థానంలో ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం అభిమన్యు ఈశ్వరన్‌ను ఈ స్థానంలో ఆడించాలని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కలేదు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతను ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గంగూలీ సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు లోటుగా కనిపించిన స్థానం ఇది మాత్రమేనని చెప్పాడు.



'అభిమన్యు ఈశ్వరన్‌కు ఇంకా చాలా వయసు ఉంది. అతనికి అవకాశం వస్తుందని నేను నమ్ముతున్నాను. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా పరుగులు రాబట్టారు. కానీ నెంబర్ 3 బ్యాటర్ మాత్రం రాణించలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఇదే లోటుగా కనిపించింది. బహుషా ఈ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌ను ప్రయత్నించవచ్చు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.తన కొడుకు అరంగేట్రంపై గంభీర్ హామీ ఇచ్చాడని అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తెలిపాడు. 'నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆడే అవకాశం వస్తుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి, రెండు మ్యాచ్‌లకే బయటకు పంపించే వ్యక్తిని కాదని గంభీర్ మా అబ్బాయికి చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను అభిమన్యు నాతో చెప్పాడు. భవిష్యత్తులో టీమిండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ విభాగం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.'అని రంగనాథన్ తెలిపారు.

# కెప్టెన్ అంటే శుభ్‌మన్‌లా ఉండాలి

### • గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును నడిపించనున్నాడు.తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. 'దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీకి దూరంగా ఉండటం మంచి నిర్ణయమే.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్




## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, దిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.




## రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమిందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.




## అనుపమ హాట్ కామెంట్స్.. టార్గెట్ ఎవరు..?



అందాల భామ అనుపమ పరమేశ్వరన్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఎందుకో ఇంకా వెనకపడే ఉంది. బహుశా ఆమె వ్యక్తపరిచే అభిప్రాయాల వల్ల ఆమెకు అవకాశాలు రావట్లేదా అన్న డౌట్ వస్తుంది. ఎందుకంటే లేటెస్ట్ గా పరదా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూ లో అనుపమ సినిమాకు తాను 7 గంటలకు వస్తే రెండున్నర గంటల తర్వాత అంటే 9:30 గంటలకు షాట్ రెడీ అంటారు. అలా రెండున్నర గంటల టైం ఎందుకు వేస్ట్ అని తను అడిగితే మాత్రం ఈ అమ్మాయికి యాటిట్యూడ్ ఎక్కువ అనేస్తారు. హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే.. నేను కూడా సినిమా గురించే ఆలోచిస్తాను కదా.. ఈ రెండున్నర గంటల టైం లో సినిమాకు సంబందించిన థింగ్స్ ఎన్నో చేయొచ్చు. కో యాక్టర్ కోసం అన్ని గంటల టైం ఎందుకు వెయిట్ చేయాలి. ఇదే హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే ఇలానే రియాక్ట్ అవుతారా వాళ్ల వెనకాలే కదా మాట్లాడేది. మరి హీరోయిన్స్ తో ఎందుకు వెంటనే ఆన్సర్ ఇస్తారంటూ అంటుంది అనుపమ పరమేశ్వరన్. తాను చేసిన కొన్ని సినిమాల షూటింగ్స్ లో తన అనుభవాలను చెబుతూ ఇలా రెండున్నర గంటలు హీరోయిన్ సెట్ లో వెయిట్ చేయాలంటూ చెప్పుకొచ్చింది. అనుపమ పరమేశ్వరన్ ఇలా అడగడంలో తప్పులేదు కానీ సినిమా అంతే సమిష్టి కృషి. ఒకరిద్దరు కాస్త టైం అడ్జెస్ట్ చేసుకోక తప్పదు. ప్రతిసారి అలా జరిగితే కష్టమే కానీ ఏదో ఒకరోజు అలా రెండు మూడు గంటలు అనుకోకుండా వెయిట్ చేయాల్సి రావడం సినిమా షూటింగ్స్ లో కామనే. అనుపమ చెప్పిన ఈ పాయింట్ బహుశా అందరి హీరోయిన్స్ సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది. కానీ ఎవరు కావాలని హీరోయిన్ ని ఇబ్బంది పెట్టాలని ఉండదు. ఐతే ఎవరైతే అలా చేస్తున్నారో వాళ్ల గురించి కచ్చితంగా హీరోయిన్స్ ఇలా ఇన్ డైరెక్ట్ గా కాకుండా డైరెక్ట్ ఎటాక్ కి సిద్ధమయ్యే రోజు కూడా వస్తుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో.. ఇక అనుపమ పరమేశ్వరన్ సినిమాల విషయానికి వస్తే ప్రెజంట్ పరదాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనుపమ. ఈ సినిమా మీద అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటించారు. అనుపమ లీడ్ రోల్ లో నటించిన సినిమా అవ్వడం వల్ల ఈ సినిమా బాధ్యత అంతా తన మీద వేసుకుంది అమ్మడు. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టగా ఆగష్టు 22న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

## సింగపూర్‌లో రజనీ మేనియా

### కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు-, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజినీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు-లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

------------